ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 07.02.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. మలేషియాలో రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ ఉదయం కౌలాలంపూర్ బయలుదేరి వెళ్లారు.

2. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు ఛత్తీస్ గఢ్ లో వామపక్ష తీవ్రవాద నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలను, భద్రతా పరిస్థితిని సమీక్షిస్తారు.

3. భారత్, అమెరికా దేశాల మధ్య వాణిజ్యానికి సంబంధించిన మధ్యంతర ఒప్పందానికి ఒక స్థూలమైన ప్రణాళిక సిద్ధమైందని రెండు దేశాలు ఈరోజు ప్రకటించాయి.

4. భారత్, శ్రీలంక దేశాల సంయుక్త ఆధ్వర్యంలో ICC టీ 20 ప్రపంచ కప్ పోటీ ఈరోజు ప్రారంభమవుతుంది.

**REV PM DEPARTURE STATEMENT**:

మలేషియాలో రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ ఉదయం కౌలాలంపూర్ బయలుదేరి వెళ్లారు. సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం సహా ద్వైపాక్షిక సంబంధాల మొత్తం పరిధిపై ఇరుదేశాలు సమీక్ష నిర్వహించనున్నాయి. మలేషియా పర్యటనకు బొయలుదేరే ముందు ఒక ప్రకటన చేస్తూ ప్రధానమంత్రి , మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రాహీమ్‌తో చర్చలు జరపడానికి తాను ఎదురుచూస్తున్నానని, అలాగే రెండు దేశాల మధ్య ఉన్న సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఆశిస్తున్నానని ఆయన అన్నారు. రక్షణ భద్రతా సంబంధాలను మరింత లోతుగా తీసుకెళ్లడం, ఆర్థిక భాగస్వామ్యాన్ని బలపరచడం, అలాగే కొత్త రంగాల్లో సహకారాన్ని

విస్తరించడం తమ లక్ష్యమని మోదీ తెలిపారు. భారత్–మలేషియా మధ్య ఉన్న చారిత్రక సంబంధాలు ఇటీవలి సంవత్సరాల్లో దృఢమైన పురోగతిని సాధించాయని ఆయన గుర్తు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద భారతీయ ప్రవాస సమూహాల్లో ఒకటిగా నిలిచిన, సుమారు 30 లక్షల మందితో కూడిన మలేషియాలోని భారతీయ సమాజాన్ని కలుసుకోవాలనే ఉత్సాహాన్ని ఆయన వ్యక్తం చేశారు. మలేషియా అభివృద్ధికి వారు అందిస్తున్న విశేష సహకారం, అలాగే రెండు దేశాల మధ్య వారధిలా వారు పోషిస్తున్న పాత్ర, ఈ రెండు దేశాల చారిత్రక స్నేహానికి బలమైన పునాదిని అందిస్తున్నాయని ఆయన అన్నారు. ప్రధానమంత్రి పర్యటన గురించి వివరిస్తూ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి Randhir Jaiswal, రెండు దేశాల మధ్య చారిత్రాత్మక , సాంస్కృతిక సంబంధాల్లో వేళ్లూనుకున్న సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం ఉందని చెప్పారు. ప్రధానమంత్రి పర్యటనకు విస్తృతమైన ఎజెండా ఉందనీ, రెండు దేశాల మధ్య ప్రత్యేక భాగస్వామ్యానికి మరింత ఊపు లభిస్తుందనీ ఆయన చెప్పారు. మలేషియాలో భారత హైకమిషనర్ బి.ఎస్. రెడ్డి కూడా ప్రధానమంత్రి ప్రకటన వివరాలను తెలియచేశారు, వాణిజ్యం ఆర్థిక వ్యవస్థ, ఆధునిక సాంకేతికతలు, ఇంధన రంగం, విద్య వంటి కీలక రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేయడంపై ఇరుపక్షాల మధ్య చర్చలు కేంద్రీకరిస్తారని సంప్రదాయ రంగాలను దాటి పరస్పర భాగస్వామ్యాన్ని విస్తరించాలనే లక్ష్యంతో ఈ చర్చలు జరుగనున్నాయని చెప్పారు . ప్రధానమంత్రి మోదీ పర్యటనలో ప్రవాస భారతీయుల కోసం ప్రత్యేకంగా అవుట్‌రీచ్ కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు. 'సెలామట్ దాతాంగ్ మోదీ జీ' అనే శీర్షికతో కువాలాలంపూర్‌లో నిర్వహించే ఈ కార్యక్రమం, ఇరుదేశాల మధ్య ఉన్న బలమైన ప్రజల మధ్య సంబంధాలను ప్రతిబింబించనుంది. ఈ కార్యక్రమంలో మలేషియా నలుమూలల నుంచి వచ్చిన కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు జరగనుండగా, 15 వేల మందికి పైగా పాల్గొంటారని అంచనా. నరేంద్రమోదీ మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తారు.

NSD

**AMIT SHAH VISIT - CHHATISGARH**:

కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా ఈ సాయంత్రం నుంచి ఛత్తీస్‌గఢ్‌లో మూడు రోజుల పాటు పర్యటిస్తారు. తన పర్యటన సందర్భంగా , రాష్ట్రంలో అంతర్గత భద్రతా పరిస్థితులు వామపక్ష తీవ్రవాదంపై ఆయన సమీక్ష నిర్వహించనున్నారు. అలాగే రాయ్‌పూర్ , జగదల్పూర్‌లలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ సాయంత్రం రాయ్‌పూర్‌లో సీనియర్ అధికారులతో అమిత్ షా కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన వివిధ పరిపాలనా భద్రతా అంశాలపై చర్చ జరగనుంది. అంతకు ముందు నిన్న అమిత్ షా నిన్న జమ్ము కాశ్మీర్ లోని కథువా జిల్లాలోని హీరానగర్ సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఉన్న ఫార్వర్డ్ ప్రాంతాలను సందర్శించారు. జమ్మూ కాశ్మీర్‌లో రెండురోజుల పాటు పర్యటన జరుపుతున్న హోంమంత్రి బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ( BSF) సిబ్బందికి సంబంధించిన సంక్షేమ పథకాలను ప్రారంభించారు. హీరానగర్ సెక్టార్‌లోని గుర్నామ్ బొబియియన్ సరిహద్దు అవుట్‌పోస్టులను అమిత్ షా సందర్శించి, అక్రమ చొరబాట్లను అడ్డుకునేందుకు BSF చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు.

NSD

**CHHATISGARH – BASTAR**:

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్ ప్రధాన కేంద్రం జగదల్పూర్‌కు ఒక రోజు పర్యటనకు చేరుకోనున్నారు. ఈ సందర్భంగా ఆమె బస్తర్ పండుమ్ ఉత్సవాన్ని ప్రారంభించనున్నారు. జగదల్పూర్‌లోని లాల్‌బాగ్ మైదానంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించనున్నారు.

NSD

**INDIA-US-DEAL**

భారత్, అమెరికా దేశాల మధ్య పరస్పర ప్రయోజనకర వాణిజ్యానికి సంబంధించిన మధ్యంతర ఒప్పందానికి ఒక స్థూలమైన ప్రణాళికా సిద్ధమైందని రెండు దేశాలు ఈ రోజు ప్రకటించాయి. గత సంవత్సరం ఫిబ్రవరి 13న నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రారంభించిన విస్తృత భారత్–అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చల పట్ల రెండు దేశాల నిబద్ధతను ఈ ప్రణాళిక పునరుద్ఘాటిస్తోందని వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన భారత్ – అమెరికా సంయుక్త ప్రకటన పేర్కొంది. అమెరికా భారత్ నుంచి వచ్చే వస్తువులపై 18 శాతం పరస్పర సుంక రేటును అమలు చేయనుంది. అలాగే భారత్, అమెరికాకు చెందిన అన్ని పారిశ్రామిక వస్తువులు విస్తృత శ్రేణి ఆహార, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను పూర్తిగా తొలగించనుంది లేదా తగ్గించనుంది. భారత్–అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందానికి రూపొందించిన ఈ framework ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ 'మంచి వార్త'గా అభివర్ణించారు. రెండు దేశాల మధ్య బలమైన సంబంధాల పట్ల వ్యక్తిగత నిబద్ధత చూపినందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇది 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని బలోపేతం చేయడమే కాకుండా మహిళలు, యువతకు భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని ఆయన అన్నారు. మధ్యంతర ఒప్పందానికి రూపొందించిన ఈ ప్రణాళికా భారత్ –అమెరికా మధ్య పరస్పర ప్రయోజనకర వాణిజ్య భాగస్వామ్యాన్ని సాకారం చేస్తుందని విదేశాంగ మంత్రి డా. ఎస్. జైశంకర్ చెప్పారు. ఈ ప్రణాళిక భారతీయ ఎగుమతిదారులకు మరింత మార్కెట్ ప్రవేశం అవకాశాలను కల్పిస్తుందని డా. జైశంకర్ పేర్కొన్నారు. ఇది 'మేక్ ఇన్ ఇండియా ' కార్యక్రమాన్ని మరింత ప్రోత్సహించేలా కొత్త అవకాశాలకు ద్వారాలు తెరుస్తుందని ఆయన అన్నారు.

NSD

**RBI- GROWTH PROJECTION**

2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను వాస్తవ జీడీపీ వృద్ధి అంచనాను 7.4 శాతానికి పెంచుతున్నట్లు భారత రిజర్వ్ బ్యాంక్ నిన్న ప్రకటించింది. ప్రపంచ వాణిజ్య అనిశ్చితి , ఆర్థిక మార్కెట్ల అస్థిరతలు ఉన్నప్పటికీ , దేశీయ డిమాండ్ బలంగా కొనసాగుతుందన్న విశ్వాసం ఉందని బ్యాంక్ సూచించింది. అదే సమయంలో వడ్డీ రేట్లను ఆర్‌బీఐ యథాతథంగా కొనసాగించింది. డిసెంబరులో ప్రకటించిన 7.3 శాతం వృద్ధి అంచనాతో పోలిస్తే ఇది స్వల్ప పెరుగుదల కాగా, ఆసియాలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన భారత్ గ్లోబల్ ప్రతికూల పరిస్థితుల నుంచి తగినంత రక్షణ పొందుతోందన్న ఆర్‌బీఐ అభిప్రాయాన్ని ఇది బలపరుస్తోంది.

NSD

**PMAY-HOUSES**:

ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన –గ్రామీణ (పీఎంఏవై-జీ) కింద రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలకు ప్రభుత్వం మూడు కోట్ల 87 లక్షలకు పైగా ఇళ్లను మంజూరు చేసింది. నిన్న రాజ్యసభలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ చంద్ర శేఖర్ పెమ్మసాని ఈ విషయాన్ని తెలిపారు. మంజూరైన ఇళ్లలో ఈ నెల 2వ తేదీ నాటికి రెండు కోట్ల 95 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయ్యిందని ఆయన పేర్కొన్నారు. గత ఐదేళ్లలో రెండు కోట్ల 10 లక్షల 66 వేలకుపైగా ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ 2016 ఏప్రిల్ 1 నుంచి ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన – గ్రామీణ పథకాన్ని అమలు చేస్తూ , 2029 మార్చి నాటికి నాలుగు కోట్ల 95 లక్షల ఇళ్లను నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

NSD

**IS-PAK ATTACK**:

పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లోని ఒక మసీదులో నిన్న శుక్రవారం ప్రార్థనల సమయంలో జరిగిన ఆత్మాహుతి పేలుడుకు ఇస్లామిక్ స్టేట్ ( ఐఎస్) సంస్థ బాధ్యత వహించినట్లు

ప్రకటించింది. ఈ దాడిలో కనీసం 31 మంది మరణించగా, 170 మంది గాయపడ్డారు. ఈ దాడికి తామే కారణమని ఐఎస్ తన టెలిగ్రామ్ ఛానల్‌లో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. దాడి చేసిన వ్యక్తి చేతిలో తుపాకీ పట్టుకుని, ముఖం కప్పుకుని ఉన్న ఒక చిత్రాన్ని కూడా ఆ ఉగ్రవాద సంస్థ విడుదల చేసింది. దాడి చేసిన వ్యక్తిని సైఫుల్లా అన్సారీగా గుర్తించినట్లు తెలిపింది. తమ భావజాల ప్రత్యర్థులపై సాగిస్తున్న నిరంతర దాడులలో భాగంగానే ఈ పేలుడు జరిగినట్లు ఐఎస్ పేర్కొంది. 2008లో జరిగిన మారియట్ హోటల్ బాంబు పేలుడు తర్వాత, పాకిస్తాన్ రాజధానిలో జరిగిన అత్యంత ఘోరమైన దాడిగా దీనిని అభివర్ణిస్తున్నారు.

NSD

**MORN ICC T20 WC**:

భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 ఈరోజు ప్రారంభమవుతోంది. ఈ టోర్నమెంట్ మార్చి 8 వరకు కొనసాగుతుంది. రెండు దేశాల్లోని వివిధ వేదికల్లో మొత్తం 55 మ్యాచ్‌లలో 20 అంతర్జాతీయ జట్లు పోటీపడనున్నాయి. ఈ రోజు మూడు మ్యాచ్‌లు జరగనున్నాయి.

NSD

**BCCI-REWARD U19 CRICKET**:

అండర్-19 పురుషుల క్రికెట్ వరల్డ్ కప్‌ను గెలుచుకున్న జట్టుకు, సాంకేతిక సిబ్బందికి సెలక్షన్ కమిటీకి కలిపి మొత్తం 7.5 కోట్ల రూపాయల నగదు బహుమతిని బీసీసీఐ ప్రకటించింది. నిన్న హరారేలోని హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో జరిగిన ఐసీసీ అండర్-19 పురుషుల క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్లో భారత్, ఇంగ్లాండ్‌ను 100 పరుగుల తేడాతో ఓడించింది. ఈ విజయంతో భారత్ రికార్డు స్థాయిలో ఆరో అండర్-19 వరల్డ్ కప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది.

NSD

Prime Minister Narendra Modi has departed on a two-day official visit to Malaysia. In his departure statement, the Prime Minister said that his discussions with Malaysian Prime Minister Anwar Ibrahim will focus on advancing cooperation in defence and security, strengthening economic and innovation linkages, and expanding collaboration in emerging areas of mutual interest. During the visit, Prime Minister Modi will attend a community event titled "Selamat Datang Modi Ji" in Kuala Lumpur this evening. Around 15,000 members of the Indian diaspora are expected to participate in the event.

The diaspora programme will be jointly addressed by Prime Minister Narendra Modi and Malaysian Prime Minister Anwar Ibrahim, reflecting the growing warmth and depth of bilateral relations between the two countries. Highlighting the important role of the Indian community in Malaysia, the Prime Minister said that the diaspora serves as a living bridge between India and Malaysia and remains a strong pillar of their historic friendship.

**<><><>**

**SUDHIR MP-II 07.02.2026**

**RBI- GROWTH PROJECTION**

India's central bank yesterday raised its real GDP growth projection for 2025-26 to 7.4 percent, signalling confidence in the durability of domestic demand even as global trade uncertainties and financial market volatility cloud the external outlook, as it held interest rates steady.The revised forecast marks a modest upgrade from the 7.3 percent growth estimate announced in December, reinforcing the Reserve Bank of India's view that Asia's third-largest economy remains relatively insulated from global headwinds.

The RBI also revised upward its early outlook for 2026-27, projecting real GDP growth of 6.9 percent in the first quarter and 7 percent in the second, compared with its earlier estimates of 6.7 percent and 6.8 percent, respectively. The central bank said economic activity is expected to hold up well into the next financial year, supported by sustained momentum in consumption and investment.

**BIMAL/NET/0713 HRS**

**PMAY-HOUSES**

The Government has sanctioned more than three crore 87 lakh houses to the States and Union Territories under Pradhan Mantri Awas Yojana-Gramin(PMAY-G). In a written reply in the Rajya Sabha yesterday,

Minister of state for Rural Development Dr Chander Shekhar Pemmasani said that out of the sanctioned houses, more than two crore 95 lakh houses have been completed as on 2nd of this month. He said that more than two crore 10 lakh 66 thousand houses have been sanctioned during the last five years. The Ministry of Rural Development is implementing the Pradhan Mantri Awaas Yojana-Gramin from 1st April, 2016 to construct four crore 95 lakh houses by March 2029.

**NEELAM DP-II 07.02.2026**

**IS-PAK ATTACK**

The Islamic State, IS, group has claimed responsibility of the suicide blast at a mosque in the Pakistani capital- Islamabad which killed at least 31 people and wounded 170 during yesterday's Friday prayers. The Islamic State claimed responsibility for this attack in a statement on its Telegram channel. The militant group also released an image that showed the attacker holding a gun, his face covered and identified as Saifullah Ansari. The group claimed bombing as part of its ongoing campaign against what it described as ideological adversaries. This attack is being termed as the deadliest attack in Pakistan's capital since the 2008 Marriott hotel bombing.

**<><>AISHWARYA/NET/1135 HRS**

**<><><>**

India and the US today announced that they have reached a framework for an Interim Agreement regarding reciprocal and mutually beneficial trade. Commerce and Industry Ministry shared the India-US Joint Statement which said that the framework reaffirms the countries' commitment to the broader U.S.-India Bilateral Trade Agreement negotiations. According to the Joint Statement, the United States will apply a reciprocal tariff rate of 18 per cent on Indian goods. India will eliminate or reduce tariffs on all US industrial goods and a wide range of US food and agricultural products.

In a social media post, Prime Minister Narendra Modi termed this Agreement as great news, and thanked US President Donald Trump for his personal commitment to robust ties between the two countries. Mr Modi said this framework reflects the growing depth, trust and dynamism of India-US partnership. Defence Minister Rajnath Singh and BJP President Nitin Nabin described the India-US Interim Trade Agreement as a landmark framework representing a strategic milestone in India's economic journey.

**<><><>**

External Affairs Minister Dr S Jaishankar today said the framework for an Interim Agreement will realise a mutually beneficial India - US trade partnership. In a social media post, Dr Jaishankar said the framework will ensure greater market access and opportunities for Indian exporters. He added that new vistas have opened up that will

further promote Make in India.

**<><><>**

President Droupadi Murmu is on a one-day visit to Jagdalpur, the divisional headquarters of Bastar in Chhattisgarh. She inaugurated the Bastar Pandum Festival. The President is addressing a programme organised at Lalbagh Ground in Jagdalpur.

**<><><>**

Union Home and Cooperation Minister Amit Shah will arrive in Raipur this evening on a three-day visit to Chhattisgarh. During his visit, Mr Shah will review the internal security situation and Left Wing Extremism in the state, and will also participate in various programmes in Raipur and Jagdalpur. According to the scheduled programme, Mr Shah will hold an important meeting with senior officials in Raipur this evening, during which various administrative and security-related issues concerning the state will be discussed. Tomorrow, on the 8th of February, Mr Shah will chair a high-level security meeting on Left Wing Extremism in Raipur. Senior officials of the Central and State Governments, along with representatives of security agencies, will take part in the meeting. Mr Shah will also attend a National Conclave being organised in Raipur on the 8th of February. The Union Home Minister will participate in the closing ceremony of the Bastar Pandum Festival, to be held in Jagdalpur on the 9th of February.

**<><><>**

The ICC Men's T20 World Cup 2026, co-hosted by India and Sri Lanka, kickstarts today. The opening match between Pakistan and the Netherlands is underway at the Sinhalese Sports Club in Colombo. The second match will be played between the West Indies and Scotland at Eden Gardens, Kolkata at 3 PM. While, Defending champions India will begin their campaign later today at 7:00 PM facing the United States at the iconic Wankhede Stadium in Mumbai. The month-long tournament will run until March 8, featuring 20 international teams competing across 55 matches at venues spread across both countries.

**NEELAM DP-II 07.02.2026**

**IS-PAK ATTACK**

The Islamic State, IS, group has claimed responsibility of the suicide blast at a mosque in the Pakistani capital- Islamabad which killed at least 31 people and wounded 170 during yesterday's Friday prayers. The Islamic State claimed responsibility for this attack in a statement on its Telegram channel. The militant group also released an image that showed the attacker holding a gun, his face covered and identified as Saifullah Ansari. The group claimed bombing as part of its ongoing campaign against what it described as ideological adversaries.

This attack is being termed as the deadliest attack in Pakistan's capital since the 2008 Marriott hotel bombing.

**<><>AISHWARYA/NET/1135 HRS**

**NEELAM DP-II 07.02.2026**

**BCCI-REWARD U19 CRICKET**

The BCCI have announced a total cash award of 7.5 Crore Rupees for the U-19 Men's Cricket World Cup winning team, technical staff and the selection committee. India beat England by 100 runs to win the ICC Under-19 Men's Cricket World Cup final at the Harare Sports Club in Harare yesterday, claiming a record-extending sixth U-19 World Cup crown.

**<><>AISHWARYA /IANS/1213 HRS**